క్లుప్తంగా

దరఖాస్తులు ఆహ్వానం

సిరిసిల్లకల్చరల్: బెస్ట్ అవైలేబుల్ పాఠశాలల్లో ఐదో తరగతి రెసిడెన్షియల్ విధానంలో ప్రవేశాల కోసం అర్హులైన ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావాసులై ఏడాదికి రూ.2 లక్షల వార్షికాదాయం గలవారు అర్హులన్నారు. 49 సీట్లు ఉండగా వ్యవసాయ కూలీలకు 50శాతం, తల్లిదండ్రులు లేని పిల్లలకు 20 శాతం, జోగిని పిల్లలకు 15శాతం చొప్పున కేటాయిస్తామన్నారు. సంబంధిత ధ్రువపత్రాలతో ఈనెల 16లోపు అందించాలన్నారు. 24న లాటరీ విధానంలో అర్హులైన విద్యార్థులను ఎంపికచేస్తామని స్పష్టంచేశారు.

పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

సిరిసిల్లటౌన్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈనెల 3, 4 తేదీల్లో 'మెగా ఇంపాక్ట్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇంపాక్ట్‌క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అప్పన్నగారి వెంకట్రావు తెలిపారు. కార్యక్రమం పోస్టర్లను శనివారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. యువత కార్యక్రమంలో పాల్గొనాలని, ఏవైనా సందేహాలుంటే 96760 04408 నంబర్‌లో సంప్రదించాలన్నా రు. ఇన్‌చార్జి కుతాడి తిరుపతి, సిరిసిల్ల ఇన్‌చార్జి బాలకృష్ణ, కోడెం బాలకిషన్, సయ్యం సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



ఏఎస్‌ఐ సంజీవరావును సన్మానిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం: పోలీస్‌శాఖలో 35 ఏళ్లుగా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్‌ఐ చీటి సంజీవరావును ఎస్పీ అఖిల్ మహాజన్ సన్మానించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంజీవరావును వారి కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్‌ఐ యాదగిరి, ఎస్సై శ్రీకాంత్, సంజీవరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వేములవాడ: రాజన్న ఆలయంలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు ఉద్యోగులను శనివారం స్వామివారి ఓపెన్‌స్లాబ్‌లో ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. పర్యవేక్షకులుగా విధులు నిర్వహించిన అల్లి శంకర్, ముఖ్య అర్చకుడిగా విధులు నిర్వహించిన అప్పాల కరుణాకర్, స్కావెంజర్‌గా విధులు నిర్వహించిన జగ్‌పాల్‌ను కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్, ఈఈ రాజేశ్, ఏ ఈ వోలు శ్రీనివాస్, జయకుమారి, వివిధ హో దాల్లో ఉన్న ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కళాకారులు



ఉత్సవాల్లో పాల్గొన్న వేములవాడ కళాకారులు

వేములవాడరూరల్: ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కళాకారుల అధ్యక్షుడు తీగల రాజేశంగౌడ్ బృందం పాల్గొన్నారు. కార్యక్రమంలో వారి ఆట, పాటలతో పలువురిని ఆకట్టుకున్నారు.

ఆలయాల్లో పూజలు



పూజలు చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలకేంద్రంలోని షిరిడీ సాయిబాబా, ఆంజనేయ స్వామి, శ్రీ వేణుగోపాలస్వా మి, శ్రీ మార్కండేయస్వామి ఆలయంతో పా టు రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్, అక్కపల్లి, అల్మాస్‌పూర్ ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మాజీసర్పంచ్ నిమ్మ లక్ష్మి, మల్లారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు హన్మండ్లు, కిషన్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

పంచ్ కొడితే పతకాలే..



- మార్షల్ ఆర్ట్స్‌లో అన్న, అక్కా చెల్లెళ్లు రాణింపు
- చాంపియన్లుగా నిలుస్తున్న తోబుట్టువులు

సిరిసిల్లటౌన్: ఆ చిన్నారులు బరిలో దిగి పతకాల పంటే. చిన్నతనం నుంచే మార్షల్ ఆర్ట్స్‌పై ఆసక్తిని పెంచుకున్నారు. తల్లిదండ్రులు, మాస్టార్ల ప్రోత్సాహంతో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తున్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కా చెల్లెళ్లు పోటాపోటీగా పతకాలు సాధిస్తూ.. పురిటిగడ్డకు కీర్తిని తీసుకొస్తున్నారు. ముచ్చటగొలుపుతున్న లిటిల్ స్టార్స్‌పై సండేస్పెషల్ కథనం..

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



గోల్డ్‌మెడల్‌తో రిషి, హిరణ్మయి

పుస్తకాలతో కుస్తీ పడుతూ .. ఆటలకు దూరమైతున్న నేటి పిల్లలు శారీరక ధృడత్వంగా ఉండాలంటే మార్షల్ ఆర్ట్స్‌తో సాధ్యమని సిరిసిల్లకు చెందిన గజ్జెల స్వప్న–జగన్ గుర్తించారు. చదువుతో పాటు కుంగ్‌ఫూ, కిక్‌బాక్సింగ్‌లో నిష్ణాతులు చేస్తున్నారు. సాధారణ కుటుంబానికి చెందిన గజ్జెల రిషి (11), హిరణ్మయి (9) చిన్నాటి నుంచి మార్షల్ ఆర్ట్స్‌పై సాధన చేస్తున్నారు. రిషి కిక్ బాక్సింగ్‌లో గతేడాది జిల్లాస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి, మంచిర్యాలలో జరిగిన రాష్ట్రస్థాయిలో పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించాడు. అక్కడి నుంచి జార్ఖండ్‌లో జాతీయస్థాయి పోటీల్లో ఐదో స్థానంలో నిలిచాడు. హైదరాబాద్, పూణెలో జరిగిన కుంగ్ ఫూ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించాడు. హిరణ్మయి వనపర్తిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కిక్‌బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించి పూణెలో జరిగిన జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. కుంగ్‌ఫూలో ఇటీవల కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించింది.

రాష్ట్రస్థాయి పోటీల్లో..



పతకాలతో హరిహర, ప్రణవి

సిరిసిల్ల పట్టణానికి చెందిన యెల్లె హరిహర (7), ప్రణవి (5) అన్నాచెల్లెలు, తండ్రి ప్రసాద్ న్యాయవాది, తల్లి సంధ్య గృహిణి. చిన్నప్పటి నుంచి హరిహర అస్తమాతో బాధపడేవాడు. వైద్యుడి సలహామేరకు శారీరక, మానసిక ఆరోగ్యం కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తున్నారు. మొదటి ప్రయత్నంలోనే జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్‌ను సాధించాడు. తర్వాత వనపర్తిలో రాష్ట్రస్థాయి పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించి ఏడేళ్ల ప్రాయంలోనే నేషనల్ పోటీలకు ఎంపికై పూణెలో పాల్గొన్నాడు. తెలంగాణ తరఫున పాల్గొని రెండు రజత పతకాలు సాధించాడు. ఇక ప్రణవి మొదటి ప్రయత్నంలోనే అమ్మాయిల విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయిలో గోల్డ్‌మెడల్, రాష్ట్రస్థాయి పోటీల్లో రజత పతకం సాధించి విజయాలు సాధిస్తూనే ఉంది.

తండ్రికి తగ్గ తనయలు



నివేదిత, కీర్తన

నేత కుటుంబంలో పుట్టిన వడ్నాల నివేదిత, కీర్తన ఇరువురు అక్కాచెల్లెళ్లు, తండ్రి శ్రీనివాస్ కరాటే మాస్టర్, తల్లి అన్నపూర్ణ గృహిణి. శ్రీనివాస్ కుంగ్ ఫూ, కరాటే మాస్టర్‌గా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాడు. ఆయన స్ఫూర్తితో ఐదేళ్ల ప్రాయంలోనే ఇరువురు తండ్రిబాటలోనే నడవాలని నిశ్చయించుకున్నారు. కరాటే, కుంగ్ ఫూలో శిక్షణ పొందుతున్నారు. సిరిసిల్లలో ఇంటర్మీడియట్ చదువుతున్న నివేదిత గతేడాది నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతి సాధించి జాతీయ స్థాయి ఉషో మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పాల్గొంది. కీర్తన నిజామాబాద్‌లో జరిగిన జియాన్షు తవులు ఈవెంట్ అండర్–14 విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి సాధించింది. హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయిలో ఉషూ మార్షల్ ఆర్ట్స్‌లో పాల్గొంది. ప్రస్తుతం కీర్తన మండేపల్లి మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతోంది.

రైతులకు అండగా ప్రభుత్వం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



గోదాం పనులకు భూమిపూజ చేస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడరూరల్: ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ మండలం మల్లారం, నూకలమర్రి, మారుపాక గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన ఎరువుల గోదాం పనులకు శనివారం భూమిపూజ చేశారు. విప్ శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన రైతులకు రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. అన్ని గ్రామాల్లో ఎరువుల గోదాంలు నిర్మిస్తామన్నారు. పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్‌గౌడ్, సంగ స్వామి, సామ తిరుపతిరెడ్డి, పాలకుర్తి పర్శరాములు, సోయినేని కరుణాకర్, రొండి రాజు, బొడ్డు రాములు, శ్రీకాంత్, చెన్నమనేని స్వయంప్రభ, ముడికె చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

ఉద్యోగులకు చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చెక్కపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన సంకెపల్లి శివప్రసాద్, హన్మాజిపేటలో బానాల మల్లారెడ్డి ఉద్యోగ విరమణ పొందారు. కార్యక్రమానికి విప్ హాజరై మాట్లాడారు. 35 ఏళ్లుగా పలు పాఠశాలల్లో విద్యార్థులకు తమ విద్యాబోధన ద్వారా ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో చిన్నారులు మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో సంకెపల్లి పవన్, మధు రాధాకిషన్, నందగిరి రాజేంద్రశర్మ, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, సంగ స్వామి, మాజీసర్పంచ్ అడ్డిక జైపాల్‌రెడ్డి, సోయినేని కరుణాకర్, నరహరిశర్మ, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేధింపులకు గురైతే ఫిర్యాదు చేయాలి



ముస్తాబాద్: మాట్లాడుతున్న ఎస్సై గణేశ్

వీర్నపల్లి: విద్యార్థులు వేధింపులకు గురైతే ఫిర్యాదు చేయాలని ఎస్సై ఎల్లాగౌడ్ అన్నారు. మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్ విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై చర్యలు ఉంటాయన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: బాలికలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గణేశ్ అన్నారు. మండలంలోని నామాపూర్ మోడల్‌స్కూల్, జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాలికలు బ్యాడ్, గుడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి



వేములవాడఅర్బన్: వేములవాడ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటరావు, తిరుపతి, సాయిబాబా, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, అధ్యాపకులు శోభరాణి, శకుంతల, ప్రసాద్, నర్సయ్య, కరుణ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

మళ్లీ టేకు చెట్లు నరికివేత



వీర్నపల్లి: మండలంలోని కంచర్ల గ్రామ పరిధి లచ్చక్కగుడ్డం సమీపంలో వారం రోజుల క్రితం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు టేకు చెట్లను నరికివేశారు. అడవి భూములను యథేచ్ఛగా సాగుచేస్తున్న దానిపై 'సాక్షి' లో కథనం ప్రచురితమైంది. వారం రోజులుగా సద్దుమణిగినా మళ్లీ శనివారం అడవిలోని టేకుచెట్లను నరికివేశారు. అయినా అడవిశాఖ అధికారులు మాత్రం స్పందించకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

● నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిరిసిల్ల: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని 'సెస్' ఏఈ సుష్మా శనివారం తెలిపారు. పట్టణంలోని శివనగర్ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆదివారం మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. నెహ్రూనగర్, వెంకట్రావునగర్, సాయినగర్, సుభాష్‌నగర్, విద్యానగర్, ఆదర్శనగర్, గోపాల్‌నగర్, బీ.వై.నగర్, కొత్త బస్టాండ్ ఏరియా, శివనగర్, ఇందిరానగర్, బాబానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సుష్మా వివరించారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలన్నారు.

● డీజేలు నడిపించిన ఇద్దరిపై కేసు

సిరిసిల్లక్రైం: నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గణేశ్ మండపాల వద్ద పోలీస్‌శాఖ వారి అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. శుక్రవారం రాత్రి సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెంకంపేట, సిరిసిల్ల పాత బస్టాండ్‌లో రాత్రి సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా రోడ్లపై డీజేలను పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డీజే నిర్వాహకులు పేర్ల పవన్‌కుమార్, గోలి రాజేందర్‌పై శనివారం కేసు నమోదు చేసి వాహనాలను సీజ్‌చేశామన్నారు.

నామాపూర్‌లో ఒకరిపై..

ముస్తాబాద్: మండలంలోని నామాపూర్‌లో డీజే నిర్వాహకుడిపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా డీజే నిర్వహిస్తున్న కార్తీక్‌పై కేసు నమోదు చేసి, డీజేను సీజ్ చేశామన్నారు. మండలంలో అనుమతులు లేకుండా డీజేలు నిర్వహించి, ప్రజలకు అసౌకర్యం కల్పించవద్దని ఎస్సై సూచించారు.

● ఎల్‌ఎండీకి కొనసాగుతున్న నీటి విడుదల

బోయినపల్లి: శ్రీ రాజరాజేశ్వర (మిడ్‌మానేరు) ప్రాజెక్టు నుంచి శనివారం ఎల్‌ఎండీకి 3వేలు, అనంతగిరి ప్యాకేజీ–10లోకి 3,200 క్యూసెక్కుల మేర నీరు విడుదల చేశారు. ప్రాజెక్టులోకి ఎల్లంపల్లి నుంచి 6,300 క్యూసెక్కుల మేర వరద ఇన్‌ఫ్లో వస్తోంది. మిడ్‌మానేరు ప్రాజెక్టులో 14.92 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది.

● కమిటీ ఎన్నిక

గంభీరావుపేట: మండలకేంద్రంలోని బరిగెలగూడెం కాలనీలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా బోగన్నగారి రాజనర్సయ్య, కో కన్వీనర్‌గా గాధం ఆదియ్య, ఎగదండి రామస్వామి, కార్యవర్గ సభ్యులుగా పిట్ల శ్రీధర్, పెండ్యాల బాలయ్య, గన్నె నాగరాజు, బరిగెల ప్రవీణ్, శ్రావణ్, సంతోష్, అరుణ్, రాజు, అర్జున్, మధు, నరేందర్, సతీశ్, వినోద్ ఎన్నికయ్యారు.

● ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు

సిరిసిల్ల: ఉద్యోగులకు విరమణ తప్పదని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం అన్నారు. మహిళా శిశుసంక్షేమ శాఖలో ప్రభుత్వ బాలికల సదనం కుక్ పని చేస్తున్న సరోజ శనివారం ఉద్యోగ విరమణ చేయగా తంగళ్లపల్లి మండలం మండెపల్లి వృద్ధుల ఆశ్రమంలో సన్మానించారు.

● పోలింగ్ కేంద్రాల పరిశీలన

గంభీరావుపేట: మండలంలోని రాజుపేట, శ్రీగాధ, ముచ్చర్ల, హిరాలాల్ తండాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం అధికారులు పరిశీలించారు. త్వరలో పంచాయతీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, విద్యుత్ సౌకర్యం, ర్యాంప్‌లు, మూత్రశాలలు, ఫ్యాన్‌ల సౌకర్యం వంటివి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో రాజేశ్వర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి నరేశ్ ఉన్నారు.

● బెల్ట్‌షాపులపై పోలీసుల దాడులు

కోనరావుపేట: మండలంలోని సుద్దాల గ్రామంలోని బెల్ట్‌షాపులపై కోనరావుపేట పోలీసులు దాడులు చేశారు. ఎస్సై శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడుల్లో సుద్దాలకు చెందిన ఓ మహిళ మద్యం విక్రయిస్తుందన్న సమాచారంతో దాడి చేయడంతో రూ.5వేల విలువైన మద్యం లభించినట్లు పేర్కొన్నారు.

● బోరు మోటార్ ప్రారంభం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్ హనుమాన్ ఆలయ సమీపంలో బోరుమోటారును మాజీ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి రూ. 2లక్షలు మంజూరు చేయించారన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచులు నిమ్మ లక్ష్మీనారాయణరెడ్డి, నిమ్మ మల్లారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ హనుమండ్లు, మాజీ ఎంపీటీసీ అపెరా సుల్తానా, మాజీ ఉపసర్పంచ్ మహేందర్, నాయకులు నిమ్మ శ్రీనివాస్, చెన్ని బాబు, బండారు బాల్‌రెడ్డి, మోతె కిషన్‌రెడ్డి, బొలగం సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

● గణేశ్ మండపాల నిర్వాహకులతో సమావేశం

వీర్నపల్లి: మండలంలోని అన్నిగ్రామాల గణేశ్ మండపాల నిర్వాహకులతో ఎస్సై ఎల్లాగౌడ్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..గణేశ్ మండపాల నిర్వహణకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. నిబంధన అతిక్రమించి డీజేలు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ సర్పంచ్ నందగిరి లింగం, దేవరాజు, నాగరాజు, రమేశ్, పంబాల హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

● సతీశ్‌కు అభినందన

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన సెస్ హెల్పర్‌గా పనిచేస్తున్న ఎరువుల సతీశ్ తన పిల్లలను సర్కారు పాఠశాలలో చేర్పించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. ప్రభుత్వ ఉద్యోగి అయినా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో తన ఇద్దరు పిల్లలు భవిష్య, హర్షవర్ధన్‌ను పట్టణంలోని అంబేడ్కర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాడు. ఈ సందర్భంగా సతీశ్‌ను పలువురు అభినందించారు.



కోనరావుపేట: మండలంలోని కనగర్తి ఎస్సీ కాలనీనుంచి వైకుంఠధామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. రోడ్డంతా బురదమయంగా ఉండి నడిచేందుకు వీలులేకుండా తయారైంది. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలి.

– బడే అంజి, కనగర్తి

సంప్రదించాల్సిన అధికారి :
అరీఫ్ పాషా, మండల పంచాయతీ అధికారి, ఫోన్ : 9989249855

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048, 9705346626

జిల్లాస్థాయి పోటీల్లో రాణించాలి



బోయినపల్లి: మెడల్స్‌తో మండలస్థాయి విజేత జట్టు

బోయినపల్లి: మండలస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి, జిల్లాస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు పోటీల్లో రాణించాలని ఎంఈవో శ్రీనివాస దీక్షిత్ పేర్కొన్నారు. మండలంలోని నర్సింగాపూర్ హైస్కూల్ మైదానంలో రెండ్రోజులుగా జరుగుతున్న మండస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. విజేతలకు ఉపాధ్యాయుడు కొండం దుర్గారెడ్డి మెడల్స్ అందించారు. ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, హెడ్‌మాస్టర్లు బొలగం శ్రీనివాస్, జీ.సత్యనారాయణ, మండల క్రీడా అధికారి మధూకర్‌రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు బోయిని సంతోష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణ మాసం సందర్భంగా శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
బీమేశ్వర సదన్ ఏసీ	0	1,344
బీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
బీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	0	448
పార్వతీపురం స్పెషల్	0	672
పార్వతీపురం సాధారణ	0	336

– వేములవాడ

ఫ్రెషర్స్ డే .. హంగామా



గంభీరావుపేట: నృత్యం చేస్తున్న విద్యార్థినులు

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేట ఆదర్శపాఠశాలలో శనివారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్, ఉపాధ్యాయులు సుమలత, నరసింహారాజు, ప్రభావతి, పావని, సంగీత, చంటిబాబు, మహాలక్ష్మీ, హరీశ్, సురేందర్, రేణుక, రిజ్వాన్, జగదీశ్, బాలచందర్, ఆసియా బేగం, మారుతి, వెంకటేశ్, మంజుల పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని నామాపూర్ మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని వక్తలు కోరారు. పాఠశాలలో సకల వసతులున్నాయన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నందిని, ఎస్సై గణేశ్, ప్రిన్సిపాల్ రాజు, నోడల్ ఆఫీసర్ రాజిరెడ్డి, కొండం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేత



నియామకపత్రం అందజేస్తున్న యాదయ్య గౌడ్

తంగళ్లపల్లి: రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షుడిగా జిల్లెల్ల మాజీ సర్పంచ్, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధును నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం మధుకు నియామపత్రం అందజేశారు. పలువురు మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న రాజేంద్రప్రసాద్

ఇల్లంతకుంట: మండలంలోని పాత్తూరు గ్రామ రైతు వేదికలో వరి యాజమాన్య పద్ధతులపై కరీంనగర్ జిల్లా ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో శనివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఏరువాక కో ఆర్డినేటర్ మదన్‌మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త రాజేంద్రప్రసాద్ రైతులకు వరి యాజమాన్యంపై సలహాలు, సూచనలిచ్చారు. వ్యవసాయ విస్తరణాధికారి లలిత, రైతులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

ఎల్లారెడ్డిపేట: సభ్యత్వ నమోదులో ప్రజలను భాగస్వాములను చేస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి, మహిళా మోర్చ అధ్యక్షురాలు బర్కం లక్ష్మీ అన్నారు. మండలకేంద్రంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు బూత్‌లలో సభ్యత్వం చేయించాలన్నారు. నాయకులు లక్ష్మారెడ్డి, కోనేటి సాయిలు, నంది నరేశ్, కృష్ణహరి, రాంచంద్రారెడ్డి, రవినాయక్, కిరణ్‌నాయక్, రాజు, రాజిరెడ్డి, పాల్గొన్నారు.

ఆలయంలో గీతా పారాయణం

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గీతాప్రచార సేవా సమితి సిరిసిల్ల ఆధ్వర్యంలో శనివారం గీతా పారాయణం చేశారు. అనంతరం తంగళ్లపల్లి ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. గీతాప్రచార సమితి అధ్యక్షుడు కోడం నారాయణ, కార్యదర్శి జనపాల శంకరయ్యను సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు రాపెల్లి ఆనందం, గజభీంకార్ రాజన్న, అంకారపు రవీందర్, సుద్దాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

● ఏఈవోకు సన్మానం

కోనరావుపేట: మండలంలోని సుద్దాలలో ఏఈవోగా పనిచేసి బదిలీపై వెళ్లిన నరేశ్‌ను రైతులు, గ్రామస్తులు శనివారం సన్మానించారు. శనివారం రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, గంగయ్య, దేవయ్య, బాలరాజు, రైతులు పాల్గొన్నారు.